క్లుప్తంగా

విద్యార్థులు కష్టపడి చదవాలి



బాల్కొండ: విద్యార్థులు కష్టపడి చదవాలని ఎంఈవో రాజేశ్వర్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న పదో తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం సాయంత్రం స్నాక్స్ అందిస్తోందని అన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం ప్రశాంత్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల పరిశీలన



బోధన్: పట్టణ కేంద్రంలోని మహాత్మా జ్యోతి బారావు పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను స్థానిక పారా లీగల్ వలంటీర్ల బృందం శుక్రవారం రాత్రి పరిశీలించింది. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, భోజన నాణ్యతను సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. పారా లీగల్ వలంటీర్ పద్మాసింగ్, రమణారెడ్డి, సీఎంవీ సుజాత, న్యాయవాది కళ్యాణి, ప్రిన్సిపాల్ జైపాల్ పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి కొరత లేకుండా చూడాలి

పెర్కిట్: వేసవి సమీపిస్తున్నందున గ్రామాల్లో నీటి కొరత లేకుండా చూడాలని ఎంపీవో శ్రీనివాస్ కార్యదర్శులకు సూచించారు. ఆలూర్ మండల కేంద్రంలో శనివారం జీపీ కార్యదర్శులు మిషన్ భగీరథ అధికారులతో కలిసి ఎంపీవో సమావేశం నిర్వహించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలను ముందే గుర్తించాలన్నారు. అనంతరం గ్రామాల్లో నీటి ట్యాంకులను పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు తిరుపతిరెడ్డి, రాజలింగం, కారోబార్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై విచారణకు ఆదేశాలు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ అంకిత్ మున్సిపల్ కమిషనర్ రాజును శనివారం ఆదేశించారు. కార్యాలయంలో అక్రమంగా ఇంటి నంబర్ల కేటాయింపు, చెత్త ఆటోల కొనుగోలులో జరిగిన అవినీతిపై బీజేపీ మాజీ ఫ్లోర్ జీవీ నర్సింహరెడ్డి సీఎంవో కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. దీంతో సీఎంవో కార్యాలయం నుంచి అడిషనల్ కలెక్టర్‌కు ఆదేశాలు వచ్చాయి. దీంతో అడిషనల్ కలెక్టర్ విచారణ జరిపి నివేదిక సమర్పించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.

ఖాజాపూర్‌లో వైద్య శిబిరం

బోధన్: సాలూర మండలంలోని ఖాజాపూర్ జీపీ కార్యాలయ ఆవరణలో శనివారం ఉచిత వైద్య చికిత్స శిబిరం నిర్వహించారు. ఉపాధి, ఉద్యోగాల కోసం వేర్వేరు ప్రాంతాలకు వెళ్లిన గ్రామ యువకులు తమ ఊరు పేరుతో ఖాజాపూర్ వెల్ఫేర్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీల వైద్యులు రాజ్‌కుమార్, అలీం, సాయికుమార్, జయప్రకాశ్, సిబ్బంది ఇందిర, సాయికుమారి, గంగామణి, రమణ, శేఖర్, పవన్, శిల్ప, ఆశావర్కర్లు సుధ, అనురాధ, గోదావరి, సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రిక అందజేత

పెర్కిట్: ఆలూర్ మండల కేంద్రంలో ఈ నెల 3న చేపట్టే వేయి నామాల వేంకటేశ్వర స్వామి ఆలయ భూమి పూజా కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ గ్రామస్తులు శనివారం అంకాపూర్‌లో ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డికి ఆహ్వానపత్రికను అందజేశారు. కార్యక్రమంలో క్లెం భోజారెడ్డి, దుమ్మాజి శ్రీనివాస్, ములాకిడి శ్రీనివాస్ రెడ్డి, పెర్కిట్ రమేశ్, గాండ్ల రమేశ్, డాక్టర్ అరుణ్, తోక శ్రీను, మోహన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో అవినీతి పేరుకుపోయింది

ఆర్మూర్: దేశంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతి పేరుకు పోయిందని భారత కమ్యూనిస్ట్ పార్టీ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆరెపల్లి సాయిలు అన్నారు. శనివారం పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహా కుంభమేళా ఘటనలో 30 మంది మృతి చెందడం, 60 మందికి గాయాలైతే ఏ ఒక్క బీజేపీ నాయకుడు మాట్లాడకపోవడం బాధకరమని అన్నారు. మోదీ ఆపరేషన్ కాగర్ పేరుతో అటవీ సంపాదనను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేసేందుకు మావోయిస్టులను చంపడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో మోహిన్, ఆనంద్, నరేశ్, రాజేందర్, మంగమ్మ పాల్గొన్నారు.

హద్దులు లేని 'సేవ'

- దేశమంతటికీ సేవల విస్తరణ
- కుంభమేళాలో శ్రీ కేదారీశ్వర ఆశ్రమం సేవలు



ఇడ్లీలు తయారు చేస్తున్న కమిటీ సభ్యులు



మహా కుంభమేళాలో భక్తులకు ఇడ్లీ సాంబార్‌ను అందజేస్తున్న మంగిరాములు మహరాజ్

నందిపేట్: మండల కేంద్రంలోని శ్రీ కేదారీశ్వర ఆశ్రమం సేవలు దేశంలోని పలు రాష్ట్రాలకు విస్తరిస్తోంది. మత సామరస్యాన్ని, మానవత్వాన్ని పెంపొందించడంలో ఈ ఆశ్రమం కీలక పాత్ర పోషిస్తోంది. ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహరాజ్ ఆధ్వర్యంలో నందిపేట శ్రీ కేదారీశ్వర ఆశ్రమం ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవల్లోనూ కీలక పాత్ర పోషిస్తోంది.

కుంభమేళాలో ఇడ్లీ, సాంబార్..

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న మహా కుంభమేళాలో కేదారీశ్వర ఆశ్రమం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహరాజ్ నేతృత్వంలో ప్రతి రోజు సుమారు ఐదువేల మందికి ఇడ్లీ, సాంబార్‌ను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఆశ్రమ కమిటీ సభ్యులు నిరంతరంగా గత 21 రోజులుగా వివిధ రాష్ట్రాల నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వచ్చిన భక్తులకు ఆకలిని తీర్చుతూ సేవలు అందిస్తున్నారు.

అనేక సేవా కార్యక్రమాలు

కేదారీశ్వర ఆశ్రమం వారు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. పేదలకు ఆర్థికసాయం, నిరాశ్రయులకు, వృద్ధులకు ఆశ్రమం, గోశాల నిర్వహిస్తోంది. నందిపేట, బాసరలో నిత్యాన్నదానం చేపడుతోంది. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లతో పాటు కంప్యూటర్ విద్యా బోధన లాంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

భక్తుల సహకారంతో..



మహా కుంభమేళాలో సేవ చేయడం గత జన్మ పుణ్యఫలం. భక్తుల సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. కుంభమేళా పూర్తయ్యే వరకు ప్రతినిత్యం ఐదు వేల మందికి ఇడ్లీ సాంబార్‌ను భక్తులకు అందిస్తాం. వేకువ జాము నుంచి ఆశ్రమ కమిటీ సభ్యులు, భక్తులు నిరంతరం సేవ చేస్తున్నారు.

– మంగిరాములు మహరాజ్, కేదారీశ్వర ఆశ్రమం, నందిపేట్

ఇందిరా భవనంలో మండల పరిషత్ కార్యాలయం

- ఎంపీడీవోగా బ్రహ్మానందం నియామకం



డొంకేశ్వర్: కొత్తగా ఏర్పడిన డొంకేశ్వర్ మండలంలో మండల పరిషత్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ఇందిరా భవనంలో ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటుకు అనుగుణంగా ఉందని గుర్తించారు. ఇందుకు ఆ భవనానికి రంగులు కూడా వేయించి సిద్ధం చేశారు. ఏర్పాట్లను ఉమ్మడి మండల ఎంపీడీవో శ్రీనివాస్ రావు, ఎంపీవో లక్ష్మీప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు. నందిపేట్ ఎంపీడీవో ఆఫీసు నుంచి ఫర్నిచర్‌ను తెప్పిస్తున్నారు. అయితే డొంకేశ్వర్ ఎంపీడీవోగా మోర్తాడ్‌లో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న బ్రహ్మానందం నియామకం అయ్యారు. సోమవారం కార్యాలయాన్ని ప్రారంభించాలని అధికారులు భావిస్తుండగా అదే రోజు కొత్త ఎంపీడీవో బాధ్యతలు తీసుకునే అవకాశం ఉంది. ఎంపీవో, సూపరింటెండెంట్, జూనియర్, సీనియర్ అసిస్టెంట్‌లతో పాటు కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్ల పోస్టులను కూడా త్వరలో భర్తీ చేయనున్నారు.

అర్హులకు ఇళ్లను పంపిణీ చేయాలి

వర్ని: మండలంలోని కోటయ్య క్యాంప్‌లో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి, అర్హులకు పంపిణీ చేయాలని సీపీఎం నాయకురాలు నూర్జహాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోటయ్య క్యాంప్‌లో చేపడుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. అర్హులైన పేదలు ఇళ్ల పంపిణీ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. సంబంధిత అధికారులు ఇళ్లను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, నాయకులు సాయిబాబు, గాయత్రి పాల్గొన్నారు.

పాత వస్తువులతో అక్వేరియం తయారు



బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు వాడి పడేసిన పాత వస్తువులతో అక్వేరియం తయారు చేశారు. ఇందులో చేప పిల్లలను పెంచుతున్నారు. ఇలా చేస్తే విద్యార్థులకు జీవ వైవిధ్యంపై అవగాహన కలుగుతుందని హెచ్‌ఎం రవికుమార్ అన్నారు. అక్వేరియం తయారు చేసిన విద్యార్థులను శనివారం పాఠశాలలో అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈబీఈఎస్ శిబిరంలో క్షత్రియ విద్యార్థిని ప్రతిభ



నేషనల్ సర్టిఫికెట్ సాధించిన వైశాలిని(కుడివైపు బ్లూ కలర్ క్యాప్ ఉన్న విద్యార్థిని)

పెర్కిట్: రాజస్తాన్ రాష్ట్రం ఉదయ్‌పూర్‌లో ఇటీవల నిర్వహించిన ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ శిబిరంలో ఆర్మూర్ మండలం క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థిని ఠాకూర్ వైశాలిని గోల్డ్ మెడల్‌తో పాటు బెస్ట్ కెడెట్ మెడల్ సాధించినట్లు పాఠశాల యాజమాన్యం శనివారం తెలిపారు. శిబిరంలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ రాష్ట్రాల నుంచి ఎన్‌సీసీ కెడెట్లు పాల్గొన్నారు. శిబిరంలో పలు కార్యశాలలతో పాటు, చర్చలు, సాహస కార్యక్రమాలు, క్రీడలు నిర్వహించారు. కాగా వైశాలిని ఖోఖోలో గోల్డ్ మెడల్‌తో పాటు బెస్ట్ కెడెట్ మెడల్, ఎన్‌సీసీ నేషనల్ సర్టిఫికెట్ సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని క్షత్రియ విద్యా సంస్థల చైర్మన్ అల్లాపూర్ శ్రీనివాస్, కార్యదర్శి ఎ దేవేందర్, ప్రిన్సిపాల్ ఆర్‌కే పాండే, వైస్ ప్రిన్సిపాల్ బండారి నరేందర్, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ జె వెంకటేశ్ అభినందించారు.

ఎస్సీ వర్గీకరణపై కాలయాపన తగదు



ఆర్మూర్‌లో గోడప్రతులను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



కోటగిరిలో..



బోధన్‌లో..



ఆలూర్ మండలం మచ్చర్లలో..

ఆర్మూర్‌టౌన్/ కోటగిరి(రుద్రూర్)/ బోధన్‌టౌన్/ పెర్కిట్: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై కాలయాపన చేయడం తగదని ఎమ్మార్పీఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మైలారం బాలు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో హైదరాబాద్‌లో ఈ నెల 7న నిర్వహించే లక్ష డప్పులు–వేల గొంతులు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. విద్యా, ఉద్యోగ నోటిఫికేషన్‌లో మాదిగలకు తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో కొక్కెర భూమన్న, శ్యామ్, చిట్టిబాబు, తెడ్డు నర్సయ్య, రాము తదితరులు పాల్గొన్నారు. కోటగిరి మండల కేంద్రంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి రూపొందించిన కరపత్రాలను ఎమ్మార్పీస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి సోంపూర్ పోచిరాం ఆవిష్కరించారు. కార్యక్రమంలో భూమయ్య, పోచిరాం, గొంటి నవీన్, అద్దంకి లింగన్న, అబ్బయ్య, పూరి శంకర్, మనోహర్, రేని సాయిలు, సంజీవ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు. బోధన్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఎమార్పీఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన లక్షడప్పులు–వేల గొంతుల కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య, నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో తాడెం అబ్బయ్య, బూరె శంకర్, రవి, అద్దంకి లింగయ్య, రమేశ్, శంకర్, గోపి, శేషు తదితరులు పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఈ నెల 7న చేపడుతున్న లక్ష డప్పులు–వేల గొంతులు అనే కార్యక్రమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామ మాదిగ సంఘం సభ్యులు తెలిపారు. మచ్చర్లలో నిర్వహించిన సమావేశంలో మద్దతు తెలుపుతూ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పస్క నర్సయ్య, చెలిమెల లక్ష్మణ్, మార్ల సతీశ్, చెలిమెల గంగారాం, ఉంగార్ల రాజన్న, పచ్చుక రాములు, మంగ్లారం నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

- ఘనంగా మార్కండేయ జయంతి



రుద్రూర్‌లో స్వామి వారికి ఊయల వేసి పాటలు పాడుతున్న భక్తులు



నవీపేటలో..



ముప్కాల్‌లో..



కమ్మర్‌పల్లిలో..

సాక్షి నెట్‌వర్క్: భక్త మార్కండేయ జయంతిని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని భక్త మార్కండేయ స్వామి ఆలయాల్లో పద్మశాలి సంఘం సభ్యులు, భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి, మార్కండేయునికి ఊయల వేసి పాటలు పాడారు. భక్తులకు అన్నదానం చేశారు. రుద్రూర్, బాల్కొండ, ముప్కాల్, కమ్మర్‌పల్లి, మండలాల్లో, నవీపేట మండల కేంద్రంతో పాటు జన్నెపల్లి, బినోల గ్రామాల్లో, ఆర్మూర్ పట్టణంలోని మార్కండేయ ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

- బ్రహ్మోత్సవాలు ప్రారంభం

బాల్కొండ: మెండోరా మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ధ్వజారోహణ, కలశ స్థాపన, హోమం నిర్వహించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం రథోత్సవం ఉంటుందని పండితులు తెలిపారు.



నవీపేటలో..

తహసీల్దార్‌కు సన్మానం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని తహసీల్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ సత్యనారాయణను ఆర్మూర్ మీ–సేవ యూనియన్ సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రజలకు పారదర్శకంగా మీ–సేవ నిర్వాహకులు సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో మహమ్మద్ షాహిద్, మీర శ్రావణ్, సురేశ్, నవీన్ పాల్గొన్నారు.

సునీల్‌కుమార్‌కు..

వేల్పూర్: మండలంలోని కొత్తపల్లి(ఎస్) గ్రామ నూతన వీడీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్‌ను శనివారం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువాల వితరణ



పెర్కిట్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ తెలుగు మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి, ఉపాధ్యాయుడు పసుపుల భూమేశ్వర్ రెండు బీరువాలను శనివారం అందజేశారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రూ.16 వేలు విలువ గల రెండు బీరువాలను హెచ్‌ఎం శ్రీనివాస్‌కు అందజేశారు. అనంతరం భూమేశ్వర్‌ను హెచ్‌ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	ఏజెంట్ గై 001(తెలుగు)-11.10 రాచరికం (తెలుగు)-1.25 మహిష (తెలుగు)-4.15 డాకు మహారాజు(తెలుగు)-6.45 స్కై ఫోర్స్(హిందీ)-9.50
స్క్రీన్-2 –	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-3–	మదగజరాజ(తెలుగు)-10.10 7.10 10.20, స్కై ఫోర్స్(హిందీ)-1.20, డాకు మహారాజు(తెలుగు)-4.05
స్క్రీన్-4	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 12.00, 3.00, 6.00, 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.40, 4.40, 7.25, 10.00
స్క్రీన్-3	ఏజెంట్ గై 001(తెలుగు)-11.00 4.40 మదగజరాజ(తెలుగు)-1.30 ,7.30 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	మదగజరాజ(తెలుగు)-10.10 10.45 డాకు మహారాజు (తెలుగు)-1.20 7.40 - దేవా(హిందీ)-4.25
స్క్రీన్-3	దేవా(హిందీ)-10.45 7.15 10.30 మహిష(తెలుగు)-2.00 రొమాంటిక్ లైఫ్(తెలుగు)-4.30
స్క్రీన్ -4	ఏజెంట్ గై001(తెలుగు)-11.15 స్కై ఫోర్స్(హిందీ)-1.30 10.25 మదగజరాజ(తెలుగు)-4.15 ప్రేమిస్తావా(తెలుగు)-7.25
లలితామహల్	మదగజరాజ (తెలుగు)
దేవి	డాకు మహారాజు(తెలుగు)
నటరాజ్	రాచరికం(తెలుగు)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	84,000	వెండి(కిలో)	96,500
22 క్యారెట్స్	76,780		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800


క్రైం వార్తలు

కోతుల దాడిలో చిన్నారికి గాయాలు



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం కోమన్‌పల్లిలో శనివారం కోతులు దాడి చేసిన ఘటనలో హిరణ్య అనే మూడేళ్ల చిన్నారి గాయాలపాలైంది. గ్రామంలోని రోహణ్ గౌడ్, జీవన దంపతులు కూతురు హిరణ్య ఇంటి ఆవరణలో ఆడుకుంటుండగా కోతుల మంద ఒక్కసారిగా దాడి చేసింది. స్థానికులు కేకలు వేయడంతో చిన్నారిని వదిలి వెళ్లాయి. కాగా కోతుల దాడిలో చిన్నారి చెవి వెనుక భాగంగా తీవ్ర గాయమైంది. తల్లిదండ్రులు చిన్నారికి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించి ఇంటికి తీసుకు వచ్చారు. ప్రస్తుతం చిన్నారి కోలుకుంటోంది. కోతుల నుంచి తమకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన కారు



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని ఆలూర్ బైపాస్ రోడ్డు ప్రాంతంలోశనివారం కారు అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఆలూర్ నుంచి ఆర్మూర్ వైపు వస్తున్న కారు ఆలూర్ బైపాస్ వద్దకు రాగానే అదుపుతప్పింది. కారులో ఉన్న వారికి ఎటువంటి గాయాలు కాలేదు.

మారంపల్లిలో ఇసుక డంపు సీజ్



డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ మండలం మారంపల్లిలో భారీ ఇసుక డంపు బయటపడింది. రెవెన్యూ అధికారులకు అందిన సమాచారం మేరకు సుమారు 16 ట్రాక్టర్ల ఇసుకను గుర్తించారు. ఖాళీ స్థలంలో ఇసుక డంపు ఉండగా, ఇది ఎవరిదో పంచాయతీ కార్యదర్శిని ఆరా తీశారు. ఆర్‌ఐ అశోక్ స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఇసుక డంపు కాశపురం రవిదిగా గుర్తించగా అతని వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో పంచనామా నిర్వహించి ఇసుకను సీజ్ చేశారు. ఈ నెల 3వ తేదీన ఇసుక వేలం పాట నిర్వహిస్తామని, ఆసక్తిగల వారు వేలం పాటలో పాల్గొనవచ్చని తెలిపారు.


ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ

బోధన్‌రూరల్: సాలూర మండలంలోని సాలంపాడ్, బోధన్ మండలంలోని ఊట్‌పల్లి, ఎరాజ్‌పల్లిలో మూడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకు గురైనట్లు బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి శనివారం తెలిపారు. ట్రాన్స్‌కో ఏఈ జాదవ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

వివాహిత అదృశ్యం

ఎడపల్లి: మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ వివాహిత అదృశ్యమైనట్లు బోధన్ రూరల్ సీఐ విజయ్‌బాబు శనివారం తెలిపారు. జనవరి 30న సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. కుటుంబీకులు పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. వివాహిత భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం



బాల్కొండ: మండలంలోని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన అంకమ్మ 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. శుక్రవారం అర్ధరాత్రి ఆమెకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబీకులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వారు వెంటనే గ్రామానికి చెరుకుని అంబులెన్స్‌లో ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని సిబ్బంది జగదీశ్, నవీన్‌కుమార్ తెలిపారు.

అమెరికాలో త్రైతసిద్ధాంత భగవద్గీత బుక్ స్టాల్

బోధన్: సంక్రాంతి పండుగ, యోగి వేమన జయంతిని పురస్కరించుకుని శనివారం అమెరికా దేశంలోని జార్జియా అట్లాంటా నగరంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం, వేమన పద్య పుస్తకాలు, ఆధ్యాత్మిక గ్రంథాలతో ప్రవాస భారతీయులు బుక్ స్టాల్ నిర్వహించారు. గ్రేటర్ అట్లాంటా తెలుగు అసోసియేషన్(జీఏటీఏ) ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ ఉత్సవాలు చేపట్టారు. బోధన్‌కు చెందిన ప్రవాస భారతీయులు, ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు ఆవుల వెంకటరమణ, వనజ, నాగ లలిత, నాగరుద్ర ఉన్నారు.



జార్జియా అట్లాంటాలో పుస్తకాల స్టాల్ నిర్వహిస్తున్న ప్రవాస భారతీయులు